
# షాక్

వి. రాజారామమోహనరావు



ఆ కిటికీలోంచి గాలొస్తోంది .... కొద్దిగా వెలుగొస్తోంది.... ఆలోచనలూ వస్తున్నాయి.

గదినిండా బద్ధకం మత్తుగా కదలకుండా పడుకునుంది.

మంచంమీద పడుకుని కిటికీలోంచి చూస్తున్నరవణకి లేవాలనుంది....మంచం మీంచి....ఆ బద్ధకంలోంచి....

లేచి....అనుకున్నాడు-

లేచి చేసే పనేంలేదు. ఇప్పుడే కాదు, తనకి జ్ఞానం వచ్చిం తర్వాత గడిచిన పది హేనేళ్ళలో దప్పనిసరిగా ఇది చేస్తేనేకాని రోజు గడవదు అనే పని ఏనాడూ లేదు. సమయం ఊరికే ఊచోనివ్వదు కాబట్టి ఏదో ఒకటి చెయ్యటం....అలాగే చదువూ, అంతే దానిమీద పెద్దగా అయిష్టంలేదు బట్టి, అవకాశం ఉందికాబట్టి చదవటం.

బస్సెక్కిస్తూ శర్మ అన్నాడు. చుట్టూ నం....అమ్మకం గోలలు .... చప్పుళ్ళ ంత హడావిడిలోను ఆ మాటలు బాగా నపడ్డాయి....

"ఈ కాలేజీ.... చదువు .... పరీక్షలు యిపోటంకోసం, శెలవలకోసం ఎదురు ాట్టం.... రిజల్ట్సకోసం భయం...ఇదంతా ె్రి'గా లేదూ నీకు...." అని-

తనెప్పుడు శెలవల కోసం ఎదురు ాళ్ళేదు. రిజల్ట్సకోసం భయపళ్లేదు. అదే అన్నాడు శర్మతో.

ఇన్నేళ్ళ చదువులోనూ తనెందుకు రిజల్ట్స విషయం పెద్దగా పట్టించుకోలేదో తెలియకపోయినా శర్మ విషయం తెలిసింది బస్సెక్కే-లోపల.

శర్మ భయం రిజల్ట్స మీదకాదు. తన తెలివితేటల మీద కాదు. కృషిమీదకాదు- ఉన్న అవకాశంమీద. ఓసారి పరీక్షపోతే మళ్లీ చదివించలేరనే యింటి వాళ్ళ ఆర్ధిక స్థితిమీద కాని తనకి ఆ బెంగలేదు. జీవిత మంతా చదువుకున్నా చదువుకో గల

స్తోమత ఉంది రెండులక్షల అండ ఉంది

'శర్మ మళ్లీ కలుస్తాడా—'

"బహుశా ఇంక రానిక్కడికి—పాస్ అవుతాననే అనుకుంటున్నాను. ఆ డిగ్రీ పుచ్చుకుని ఏ గుమాస్తాగానో....ఎక్కడో మరినువ్వు" అన్నాడు. బస్ స్టార్టయింది

"బై ....ఆల్ ది విషెస్."

కదుల్తూ కాస్సేపు కనిపించాడు శర్మ

బస్ తనని తీసుకొచ్చి దింపింది ఈ ఊళ్ళో .... వచ్చి వారంకూడా కాలేద కాని ఎన్నో రోజులై నట్టుంది ఏం తోచద

పుట్టిన ఊరు .... కొన్నాళ్ళు పెరిగి ఊరు....పొంతిల్లు-పొలాలు ఉన్న ఊ అంతే... అంతకన్నా ఏం లేదిక్కడ..

తెలిసినవాళ్ళు....తోటి వయసు వాళ్ కూడా "బాబుగారు" అనే పిలుపు. ఏ అనుకునే స్నేహితుల్లేరు. ఇల్లు కదలి వెళ్ టానికి యిష్టమైన వేరే చోటు లేదు.

కిటికీ మరోసారి కదిపింది రవణ మంచం మీంచి.

"బాబుగారు! గది ఊడవనా"

'ఊ' అన్నాడు తలెత్తి చూడకుండా.

బురద ఎంటిపోయిన ఆ వేళ్లు, పాదాలు కదిలాయి. వాటి పైగా వెండి కడియం, సన్నగా, వల్లగా పిక్క....వంకీల మట్టు పోయిన చీర ఊడుస్తున్న చీపురు అందంగా కదుపుతోంది వాగమ్మని.

వాగమ్మ నల్లగా ఉన్నా బావుంటుంది. అందం కన్నా బలంగా ఉంటుంది.

కాని రాధ .... సన్నగా, పొడుగ్గా ఆ అందం వేరు. కాలేజీకి తలంటు పోసు కొచ్చిన రోజు మరీ బావుండేది. ఈ పాటికి రాధా వెళ్ళిపోయే ఉంటుంది వాళ్ళ ఊరు. ఏ ఊరో తెలియదు తనకి .. చూట్టమే తప్ప ఏ ఊరో అడిగి తెలుసు కునే పరిచయంలేదు.

తనతో చదువుకున్న వాళ్ళందూ వాళ్ళ, వాళ్ళ ఊళ్ళలో ఏ పనీ లేకుండా యిలాగే బద్ధకంగా పడుకునుంటారు ....

ఉండరేమో. వాళ్ళ యిళ్ళల్లో చాలా మందుంటారు. అక్కలు, చెల్లెళ్లు, తమ్ముళ్ళు తనకి అమ్మ... అమ్మ కూడా లేదు.

అమ్మ ఏలా పోయిందో.... పురిట్లో పోయిందని అత్తయ్య చెప్పిందోసారి.... వాతం వచ్చిందట.

అప్పుడు ఊళ్ళోగాని, చుట్టుపక్కల గాని అందుబాట్లో ఏ డాక్టరూ లేడట....ఉంటే అమ్మ బతి కేదా?

ఇప్పటికీ ఈ ఊళ్ళో మంచి డాక్టరు లేడు. ఊరం దరికీ మందులిచ్చే చారి.... డాక్టరు కాదు. ఎవరి దగ్గరో పనిచేసొచ్చిన కాంపౌండర్, ఊళ్ళో అన్ని రోగాలకి తనే దిక్కు. అందుకనే మెడిసన్ చదవాలి చదివి ఇక్కడే—

"ఏమిటిరా ఇంకా లేవలే .... పదవు తోంది."

నాన్నతో చెప్పేస్తే. అప్పుడే మెడిసన్ సీటు విషయం. "ఏం లేదు నాన్నా.... లేస్తున్నా బద్ధకంగా ఉంటే..'!

అస్తమానం యింట్లో కూచుంటే బద్ధకంగా ఉండదూ! లే.. లేచి స్నానం. భోజనం చేసి రడీగా ఉండు.. ఏలూరు వెళదాం.. అక్కడ మన ప్లీడరు గారింట్లో ఫంక్షనుందివాళ.." అన్నారు. ఏమంటావు అన్నట్టు చూస్తూ రంగారావుగారు.

"సరే.." అన్నట్టు తలూపుతుండగానే వెళ్ళిపోయారు.

* * *

తన వయసువాళ్ళు ఎవరూ ఉండరు, ఇబ్బందిగా ఉంటుంది అనుకున్న రవణకి చాలా ఎంజాయింగా ఉంది ఫంక్షన్.. ప్లీడర్‌గారి కూతురి పెళ్ళి.

తండ్రి ఎవరితోనో మాట్లాడుతున్నా రవణకి యిబ్బందిగా అనిపించలేదు. ఆవిడ పక్కనే ఉండి ఉన్నో విషయాలు చాలా

సరదాగా మాట్లాడుతోంది. "మంచి కంపెనీ.." అనుకున్నాడు. ఇదివరకు ఒకటి రెండు సార్లు చూసినా తండ్రి మళ్లీ చెప్పేవరకూ అవిడెవరో గుర్తు రాలేదు. సరస్వతమ్మ.. అని ఏదో చుట్టరికం చెప్పారు రంగారావుగారు.

'ముప్పైఏళ్ల మనిషైనా, అంత వయసు పరికించి చూస్తేనే కాని కన పడదు.' అనుకున్నాడు రవణ.

చుట్టూ చాలా సందడిగా ఉంది.. వెళ్లేవాళ్లు వెడుతున్నారు. మాట్లాడుకునేవాళ్లు అక్కడా ఇక్కడా గుంపులుగా మాట్లాడుకుంటున్నారు.

"మీ నాన్నగారు పిలుస్తున్నారు.." అందావిడ.

"ఎక్కడ..' అన్నాడు రవణ. ఆవిడ చూపించినవేపు తిరుగుతూ రంగారావు గారు దగ్గరికి రమ్మన్నట్టు చెయ్యూపితే వెళ్ళాడు. వెనకాలే ఆవిడా వచ్చింది.

"నేను అర్జెంటుగా లక్ష్మయ్యగారితో కలిసి బెజవాడ వెడుతున్నాను.. మరి నువ్వేం చేస్తావు ఈ రాత్రికి.."

తండ్రి అలా అనగానే ఏం చెప్పాలో తోచలేదు రవణకి.


"పోనీ యిక్కడే ఉండు ప్లీడరు గారితో చెపుతాను. పొద్దున్నే వచ్చి తీసి కెడతా.. మన కారు నేను తీసికెడుతున్నా. ఇప్పుడు బస్సులు కూడా ఉండవు....'

అంత హడావిడిలో ఎవరూ తెలియని చోట ఉండాలని లేదు రవణకి.... 'నేను మీతో వస్తా' అని అందామనుకున్నాడు.

"పోనీ మా యింటికి తీసుకెడతా.. ఒక్కడూ యిక్కడేం ఉంటాడు.. మీరు రేపు వచ్చి తీసుకెడుదురుగాని.." అంది సర్వస్వతమ్మగారు.

'ఏమంటావు' అన్నట్టు చూశారు రంగా రావుగారు.

"తనేమంటాడు.. మీరు వెళ్లమనాలి




గాని..'' అంది ఆవిడే మళ్లీ.

"అలాగే వెళ్ళరా..పొద్దున్నే వస్తా.. అంటూ హడావిడిగా వెళ్లిపోయారు రంగా రావుగారు. రవణకి మాట్లాడే అవకాశ దొరకలేదు.

"రా.. రవణా!" అందావిడ భుజం మీద తడుతూ.

ఆవిడ వెళ్లి ప్లీడరుగారితో చెప్పి వచ్చింది. ఇద్దరూ బయటకి నడిచారు.

కారు బైలుదేరిన పావుగంట వరకు ఆవిడే ఏవేవో చదువు గురించి, యింటి గురించి అడుగుతుంటే, సమాధానాల చెపుతూ కూచున్నాడు. అనుకోని ప్రయణం.. కారు బాగా కుదుపుతోంది.. చిన్న మట్టి రోడ్డు గతుకులు.. డ్రైవరు చాల నెమ్మదిగా నడుపుతున్నాడు.. సన్నగా తుంపర్లు పడుతున్నాయి.

"ఏమిటి., అంత డల్‌గా ఉన్నావు.'

"అబ్బేం ఏం లేదు.. అనుకోకుండ ఈ ప్రయాణం.."

"ఒక్కరాత్రే కదా..తెల్లారితే మీ నాన్న రానే వస్తారు.. ఎందుకంత దిగులు.."

"అబ్బే దిగులేం కాదు..మీకు అనవసరంగా శ్రమని.." అన్నాడు. ఏదో ఆవిడ మాట్లాడుతోంది కదా అని మాట్లాటంతప్ప నిజంగా ఏం మాట్లాడానికి తోచటంలేదు రవణకి.. వర్షం కొద్దిగా ఎక్కువైంది. విండోపేన్ వేశారు. ఆవిడ కొద్దిగా రవణ వేపు జరిగింది.

"ఈ విండోపేన్ బద్దలైపోయింది.." అంరావిడి జల్లు ఎక్కువైతే ఇంకొద్దిగా జరుగుతూ.. రవణా జరిగాడు తలుపువేపు. అయినా ఆవిడ మీద నీళ్ల పడుతూనే ఉన్నాయి.. మెత్తగా ఆవిడ వొళ్లు తగులోంది.

ఆవిడ చిన్నగా నవ్వి మరికొద్దిగా జరిగింది.

"మీ నాన్నగారు నీకు సంబంధాలేం చూట్టంలేదా..'' అంది అలాగే నవ్వుతూ.

'పెళ్ళి విషయం ఇంతవరకు తన దృష్టికి రాలేదు. నాన్నగారు సంబంధాలు చూస్తే....వాకబుచేస్తే రాధా వాళ్ల ఊరు తెలుస్తుంది.'

"లేదు.. ఇంకా చదువు పూర్తి కాలేదుగా.'' అన్నాడు.

"పెళ్లయితే మటుకు చదువుకో కూడదా..'' అందావిడ.

ఏం సమాధానం చెప్పాలో తోచలేదు రవణకి. జవాబు చెప్పినా ఆవిడ మళ్లీ ఏదో ఒకటి అడుగుతుం దనిపించింది, కావాలనే ఏదోఒకటి కల్పించుకు మాట్లాడుతోందా అనుకున్నాడు.

సరస్వతమ్మగారి యిల్లు చేరేటప్పటికి వర్షం బాగా ఎక్కువయింది. కారు దిగి లోపలి కెళ్లేటప్పటికే సగం పైగా తడిశారిద్దరూ. ఎవరో ముసలి తలుపు తీసింది. ఇంట్లో చిన్నచిన్న కిరసనాలు దీపాలు వెలిగించున్నాయి.

"ఏం కరంటు లేదా?'' అందావిడ.

ముసల్ది సమాధానం చెప్పకుండానే ముందుకి తీసికెళ్లింది రవణని.

* * *

తెల తెలవారుతుండగా మెళుకు వొచ్చింది రవణకి. తన పక్కనే పడుకున్న ఆవిణ్ణి చూశాడు.

ఆవిడే కావాలని లొంగ దీసుకుందో.. తనే తన వయసుకి లొంగిపోయాడో అన్న ఆలోచన రాలేదు రవణకి. నెమ్మదిగా దగ్గరికి జరిగి పడుకున్నాడు. ఆ రాత్రి గడిచినంత తొందరగా అంతవరకూ ఏ రాత్రి గడవ లేదనుకున్నాడు మళ్లీ. నిద్రపోతో తుండగా.. ఆ రాత్రి రవణని బద్ధకం తిన లేకపోయింది.

ఎండ పొద్దెక్కుతుండగా,

"మీ నాన్నగా రొస్తారు, లే రవణా'' అని నిద్ర లేపిం దావిడ.

మత్తుగా కళ్లు తెరిచిన రవణకి లేవాలనిపించలేదు. ఆవిడే బలవంతంగా లేపింది.

నాన్నగా రొచ్చినా. నేను యివాళ వెళ్లను,.'' అన్నాడు కాఫీ తాగుతూ నెమ్మదిగా.

నవ్విం దావిడ.. రాత్రి దార్లో నవ్వినట్టే..

"బావుంది.. మా ఆయన కూడా వస్తారు.. బావుండదు.. ఏదో సరదాగా.. అయిపోయింది. అదే మనసులో పెట్టుకోకూడదు. మళ్లీ వీలుంటే నేనే కబురు పెడతాలే,.'' అంది లోపలికి వెడుతూ.

* * *

ఆ తర్వాత గడిచిన ఏడాదిలో రవణ.. రాధని మరిచిపోయాడు.. మెడిసిన్ సీటు సంగతి తండ్రితో చెప్పటం మరిచిపోయాడు.. వాళ్ళ ఊళ్లో మంచి డాక్టరు లేడన్న సంగతీ మరిచిపోయాడు. కాని ఆ రోజు మొదటిసారిగా అనుభవానికొచ్చిన ఆ సరదాని మరిచిపోలేదు.

కొందరి సరదాలు జూదం ఆడతాయి.. ఇంకొందరి సరదాలు హత్యలు చేస్తాయి., మరికొందరి సరదాలు తాగుతాయి..వ్యభిచారుల్ని పోషిస్తాయి.

ఆలాగే ఆవిడ సరదాకూడా రవణని.. ●